HICON SERIES

CLASS 4 TERM-1

# తెలుగు భారతి

## LESSON 8






CLICK HERE TO ACTIVATE

LESSON

# 8. తోటమాలి నిజాయితీ

అనగనగా రామాపురం అనే గ్రామంలో సూరన్న అనే భూస్వామి ఉండేవాడు. ఆయనకు వంద ఎకరాల కొబ్బరితోట, డెబ్బై ఎకరాల జామతోట, యాభై ఎకరాల మామిడి తోట ఉన్నాయి. వాటిని చూచుకోవడానికి కొందరు తోటమాలులను నియమించాడు.



మామిడితోట బాగోగులను చూచుకోవడానికి రంగన్న అనే అతన్ని నియమించాడు. అతడు చాలా నిజాయితీపరుడు. ఆ తోటను తన కన్నబిడ్డవలె, కనురెప్పవలె చక్కగా చూచుకొంటున్నాడు.

ఒక రోజు సూరన్న ఇంటికి బంధువులు వచ్చారు. వేసవికాలం అవడంతో మామిడిపండ్లు తీసుకురమ్మని కబురు పంపాడు సూరన్న. రంగన్న పెద్దవిగా ఉన్న పళ్ళను కోసి ఒక గంప నిండా తీసుకొచ్చి యజమాని ముందు ఉంచాడు.

ఇంట్లో అంతా పళ్ళు తీసుకొని తిన్నారు. వాటిలో అధిక భాగం పండ్లు పుల్లగా ఉన్నాయి. ఆ విషయమే సూరన్నతో అన్నారు. ఆయనకు పట్టరాని ఆవేశం వచ్చింది. వెంటనే రంగన్నకు కబురు పంపాడు.



“ నువ్వు చాలా కాలంగా తోటపని చూస్తున్నావు. ఏ చెట్టుపండ్లు మధురంగా ఉంటాయి, ఏ చెట్టుపండ్లు పుల్లగా ఉంటాయి అన్నది తెలియదా?” అంటూ సూరన్న రంగన్నను మందలించాడు.

అయ్యా ! నేను కాపలా మాత్రమే కాసేవాడిని. ఏ చెట్టు ఫలం ఇంతవరకూ నేను తినలేదు. ఏ చెట్టు పండు పులుపో, ఏ చెట్టు పండు తియ్యనో నాకు తెలీదు. క్షమించండి ! అని రంగన్న సూరన్నతో అన్నాడు.

అతని నిజాయితీకి సూరన్న సంతోషించాడు. జీతం పెంచి, మంచి బహుమతి ఇచ్చి పంపాడు.

**నీతి : నిజాయితీ అనేది కలకాలం ఉంటుంది.**




## I. అర్థాలు :

| | | |
|---|---|---|
| భూస్వామి | = | చాలా భూమిగలవాడు |
| ఎకరం | = | వందసెంట్ల భూమి |
| తోటమాలి | = | తోటకు కాపలా ఉండేవాడు |
| బాగోగులు | = | మంచీ చెడులు |
| కన్నబిడ్డ | = | సొంత బిడ్డ |

## II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. భూస్వామి పేరేమిటి ?
2. ఆయనకు ఎన్ని ఎకరాల మామిడితోట ఉన్నది ?
3. రంగన్న ఎలాంటివాడు ?
4. సూరన్న ఇంటికి ఎవరు వచ్చారు ?
5. సూరన్న రంగన్నకు ఏమి ఇచ్చి పంపాడు ?

## III. క్రింది ఖాళీలను పూరించండి.

1. ______________________ అనే గ్రామంలో సూరన్న అనే భూస్వామి ఉండేవాడు.
2. అతనికి ______________________ ఎకరాల మామిడితోట ఉన్నది.
3. ఇంట్లో అంతా ______________________ తీసుకొని తిన్నారు.
4. వెంటనే ______________________ కు కబురు పంపాడు.
5. సూరన్న రంగన్నను ______________________
6. ఏ చెట్టు ______________________ ఇంతవరకూ నేను తినలేదు.

## IV. బహువచనాలు వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. గ్రామం | – ______________ | 2. భూస్వామి | – ______________ |
| 3. ఎకరం | – ______________ | 4. తోటమాలి | – ______________ |
| 5. నిజాయితీపరుడు | – ______________ | 6. పండు | – ______________ |
| 7. చెట్టు | – ______________ | 8. బహుమతి | – ______________ |

V. వ్యతిరేకపదాలు వ్రాయండి.

| | |
|---|---|
| 1. గ్రామం × ______________ | 2. భూస్వామి × ______________ |
| 3. పెద్దవి × ______________ | 4. నిండా × ______________ |
| 5. మధురం × ______________ | 6. మందలించు× ______________ |
| 7. నిజాయితీ× ______________ | 8. బహుమతి × ______________ |

VI. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. నియమించు : ..............................................................................................

..............................................................................................

2. మధురంగా : ..............................................................................................

..............................................................................................

3. మందలించు : ..............................................................................................

..............................................................................................

4. క్షమించు : ..............................................................................................

..............................................................................................

5. సంతోషించు : ..............................................................................................

..............................................................................................

VII. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. సూరన్నకు ఏయే తోటలు ఉన్నాయి ?
2. సూరన్నకు ఎందుకు ఆవేశం వచ్చింది ?
3. సూరన్న రంగన్నను ఏమని మందలించాడు ?
4. రంగన్నకు మామిడిపండ్ల రుచి ఎందుకు తెలియదు ?

VIII. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.

1. మధురం = ______________ , ______________
2. వేసవి = ______________ , ______________
3. ఆవేశం = ______________ , ______________
4. కబురు = ______________ , ______________

## వ్యాకరణము

ఈ పాఠంలో వచ్చిన సర్వనామాలు గుర్తించి, వ్రాయండి.

1.

2.

3.

4.

5.

6.

7.

8.

మీ పాఠం ఆధారంగా వచ్చిన చెట్లు, వాటి పండ్లను మరికొన్ని చెట్లు, వాటికి కాసే పండ్ల వివరాలను తెల్పండి.

ఉదా : మామిడి చెట్టు – మామిడి కాయలు

| క్ర.సం | చెట్టు పేరు | పండు పేరు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |